
బతుకమ్మ
తాజా వార్తల సద్దిమూట



## విద్యార్థుల చదువుకు ఎన్ఆర్ఐ కోనేరు శశాంక్ చేయూత




రుద్రూర్, బతుకమ్మ: రుద్రూర్ మండలం లోని సిద్దాపూర్ గ్రామానికి చెందిన సిద్దార్థ 3వ తరగతి, కృతిక్ కుమార్ 4వ తరగతి, నైనిక యూకేజీ, విగ్నేష్ 2వ తరగతి, ప్రన్వీత్ 3వ తరగతి, నిఖిలేశ్వరి 7వ తరగతి, శ్రీధన్య 1వ తరగతి, ఏడుగురు విద్యార్థులు బోధన్ లోని ఆచార్య విద్యాలయంలో చదువుతున్నారు. వారి చదువు కొరకు రుద్రూర్ మండల బిజెపి అధ్యక్షులు ఆలపాటి హరికృష్ణ బాన్సువాడ బిజెపి నాయకులు ఎన్ఆర్ఐ కోనేరు శశాంక్ ని సహాయం అడగగా, కోనేరు శశాంక్ వెంటనే స్పందించి విద్యార్థులకు తక్షణమే ఒక సంవత్సరానికి 7 గురు విద్యార్థులకు పాఠ్యపుస్తకాలకు, నోట్ బుక్స్ కొరకు అయ్యే మొత్తం ఖర్చును 40,000 వేల రూపాయలు స్కూల్ యాజమాన్యానికి అందించి వారికి పుస్తకాలు నోట్ బుక్స్ ఇప్పించారు.

## ఎంపిడిఓ కార్యాలయం ఎదుట కార్మికుల ధర్నా



బతుకమ్మ, కోటగిరి : కోటగిరి గ్రామపంచాయతీ కార్మికుల రెండు నెలల బకాయి వేతనాలు చెల్లించాలని గురువారం కోటగిరి ఎంపీడీవో కార్యాలయం ఎదుట గ్రామపంచాయతీ కార్మికులు సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, ఎంపీఓ చందర్ తో చర్చలు జరిగాయని, నాలుగు రోజుల్లో వేతనాలు చెల్లిస్తామని హామీ ఇచ్చినట్లు సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి నన్నేసాబ్ తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం గ్రామ పంచాయతీ కార్మికులను ప్రభుత్వం, అధికారులు చిన్నచూపు చూస్తున్నారని మండిపడ్డారు.

## యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి



రుద్రూర్, బతుకమ్మ: యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఎస్సై పి.సాయన్న సూచించారు. గురువారం రుద్రూర్ మండల కేంద్రం లోని బస్టాండ్ ప్రాంగణంలో మాదకద్రవ్యాల నిర్మూలనకై పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ, సదస్సు, ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై సాయన్న మాట్లాడుతూ.. మాదక ద్రవ్యాల వినియోగంతో జీవితాలు నాశనం అవుతాయని అన్నారు.

## ఒలంపిక్ రన్ ఏర్పాట్లు పూర్తి

### ఒలంపిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఈగ సంజీవ్ రెడ్డి



నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించబోయే ఒలంపిక్ రన్‌కు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఒలంపిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఈగ సంజీవరెడ్డి తెలిపారు. ఈ ఒలంపిక్ రన్ రాజ రాజేంద్ర చౌరస్తా నుండి ప్రారంభమై గాంధీచౌక్, బస్టాండ్ మీదుగా కలెక్టర్ గ్రౌండ్‌కు చేరుకుంటుందని తెలిపారు.

## అనుమతులు లేని పాఠశాలపై చర్యలు

### కామారెడ్డి జిల్లా విద్యాశాఖాధికారి రాజు



బతుకమ్మ బాన్సువాడ : ప్రైవేట్ పాఠశాలలు అనుమతుల్లేకుండా నడిపిస్తే కఠినంగా చర్యలు తీసుకుంటామని డీఈవో రాజు హెచ్చరించారు. గురువారం బాన్సువాడ పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు అధిక ఫీజులు వసూలు చేస్తే చర్యలు తప్పవని అన్నారు.పాఠశాలలో నోటు బుక్స్, యూనిఫాంలు, బ్యాగులు, స్టేషనరీలు అధిక ధరలకు అమ్ముతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు.

## మున్నూరు కాపుల అభివృద్ధికి కృషి చేస్తా

### రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజ్



బతుకమ్మ, బాన్సువాడ : మున్నూరుకాపుల అభివృద్ధికి అన్నివిధాలా కృషి చేస్తామని ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్ పేర్కొన్నారు. గురువారం బీర్కూర్ మండల మున్నూరుకాపు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు బాన్సువాడ పట్టణంలోని ఆయన స్వగృహంలో కాసుల బాలరాజ్ను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మున్నూరుకాపులు ఐక్యంగా ఉండాలని ప్రతి గ్రామంలో మున్నూరు కాపు కళ్యాణ మండపాల ఏర్పాటుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. జనాభా ప్రాతిపదికన మున్నూరు కాపులు రాష్ట్రంలో ఎక్కువ శాతం ఉన్నప్పటికీ రాజకీయపరంగా వెనుకబడ్డారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ విజయ్ ప్రకాష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ యామ రాములు, మున్నూరు కాపు మండలాధ్యక్షుడు మేకల విఠల్, ఆయా గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఏకరూప దుస్తులు, నోట్ పుస్తకాలు పంపిణీ



బతుకమ్మ, బాన్సువాడ : బాన్సువాడ మండలం బోర్లం గ్రామంలోని ఎస్సీ వాడ ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలలో గురువారం ఒకటవ తరగతి నుండి 5వ తరగతి వరకు విద్యార్థిని విద్యార్థులకు బాన్సువాడ ఎంఈఓ నాగేశ్వరరావు చేతుల మీదుగా ఏకరూప దుస్తులు, నోటు పుస్తకాలను విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ... విద్యార్థులు క్రమం తప్పకుండా స్కూల్కు హాజరై ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలని పేర్కొన్నారు.

## మహాలక్ష్మి పథకానికి మంగళం.. తులం బంగారం ఊసేలేదు

### అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ



నిజామాబాద్ సిటి, బతుకమ్మ : మహాలక్ష్మి పథకానికి కాంగ్రెస్ ప్రభుత్వం మంగళం పాడిందని,తులం బంగారం హామీకీ తూట్లు పొడిచారని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ఎద్దేవ చేశారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్దిదారులకు ఎమ్మెల్యే ధన్ పాల్ సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వివిధ కారణాలతో అనారోగ్యంతో బాధపడి చికిత్స చేసుకున్న బాధితులకు సీఎం సహాయ నీది ద్వారా 64 మందికి చెక్కులను పంపిణీ చేశారు.

## మొక్కలు నాటిన మాజీ ఎమ్మెల్యే లక్ష్మీనారాయణ



బతుకమ్మ, పిట్లం : పిట్లం మండల కేంద్రంలోని బ్రహ్మంగారి మందిరం ఆవరణలో నిజాంబాద్ మాజీ ఎమ్మెల్యే ఎండల నారాయణ గురువారం నాడు మొక్కలు నాటారు. పిట్లం మండల కేంద్రంలోని బిజెపి నాయకులు పరిసర ప్రాంతాల నాయకులు మొక్కలు నాటి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు అనంతరం మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రధానమంత్రిగా 11 సంవత్సరాలు పూర్తి చేసుకుని సుపరిపాలన అందిస్తున్న అందిన మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఆయన అన్నారు.

## హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జిల్లా వైస్ చైర్మన్ గా మాచర్ల సాయికిరణ్ గౌడ్



నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నిజామాబాద్ జిల్లా వైస్ చైర్మన్ గా మాచర్ల సాయికిరణ్ గౌడ్ నియామకమయ్యారు. సోషల్ జస్టిస్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నేషనల్ చైర్మన్ డా. కొప్పుల విజయ్ కుమార్, నేషనల్ జనరల్ సెక్రెటరీ డా. గంప హనుమ గౌడ్, తెలంగాణ స్టేట్ జనరల్ సెక్రెటరీ నవీన్ కుమార్, తెలంగాణ స్టేట్ సెక్రెటరీ బట్టి దత్తాద్రిగౌడ్, తెలంగాణ స్టేట్ లీగల్ అడ్వైజర్ కమిటీ చైర్మన్ రమేష్ లు జిల్లా వైస్ చైర్మన్ గా మాచర్ల సాయికిరణ్ గౌడ్ కు నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా వర్కింగ్ కమిటీ చైర్మన్ రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మోక్ష్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ బారికేడ్లు అందజేత



నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : మోక్ష్ డ్రెస్సెస్ యజమాని ప్రవీణ్ ట్రాఫిక్ ఏసిపి సయ్యద్ మస్తాన్ అలీ ఆధ్వర్యంలో 20 ట్రాఫిక్ బారికేడ్లను గురువారం అందజేశారు. ఈ సందర్భముగా ఏసిపి మాట్లాడుతూ బారికేడ్లను నిజామాబాద్ నగరంలో ట్రాఫిక్ ను నియంత్రించడానికి, బందోబస్తులకు, రోడ్ పైన ఇతర అవసముల కొరకు ఉపయోగిస్తామని తెలిపారు. ఇన్స్పెక్టర్ ప్రసాద్ మాట్లాడుతూ మిగతా హాస్పిటల్స్ యాజమాన్యం, వ్యాపార యజమానులు ట్రాఫిక్ నియంత్రణలో భాగస్వామ్యం కావాలని, ట్రాఫిక్ నియంత్రణకు సహకరించాలని కోరారు.

## హెచ్ఎంబి జాతీయ రహదారిపై ప్రమాదం



ఎల్లారెడ్డి, బతుకమ్మ: కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండలంలోని మల్లయిపల్లి గ్రామ సమీపంలో జాతీయ రహదారిపై బుధవారం రాత్రి కారు కాలువలో పడి ప్రమాదం చోటు చేసుకుంది. హైద్రబాద్- మెదక్- బోదన్ జాతీయ రహదారి విస్థరణ పనులు జరుగుతుండగా కల్వర్టు వద్ద రోడ్డు డైవర్షన్ సూచికలు లేకపోవడంతో ఈ ప్రమాధం జరిగింది. కారు వేగంగా అదుపు తప్పి నూతనంగా నిర్మిస్తున్న కల్వర్టు పైనుంచి కాలువలో పడింది.ఈ కారు ప్రమాదంలో మెదక్ జిల్లా పాపన్నపేట మండలం నర్సింగ్ రావు పల్లి తండా కు చెందిన డ్రైవింగ్ చేస్తున్న పిర్యా (38), పిర్యా (32) ప్రమాదం జరిగిన ఘటన స్థలంలోనే మృతి చెందారు.పిర్యా కుమారులైన సోను, ప్రవీణ్, వేణు, లకు తీవ్ర గాయాలయ్యాయి.

## ట్రాక్టర్ డ్రైవర్‌పై కేసు నమోదు

భీమ్‌గల్, బతుకమ్మ : అజాగ్రత్త, వేగంగా ట్రాక్టర్ ను నడిపి స్కూటీ పై వస్తున్న ఓ వ్యక్తిని డీకోట్టి తీవ్ర గాయల పాలు చేసిన ఓ ట్రాక్టర్ డ్రైవర్ పై కేసు నమోదు చేసిన ఘటన భీమ్ గల్ పట్టణ కేద్రం లో జరిగింది. ఎస్సై కథనం ప్రకారం గురువారం సాయంత్రం అబుహజం స్కూటి పై వెళ్తుండగా ముచ్కూర్ చౌరస్తా వద్ద లింగేశ్వర్ ట్రాక్టర్ నంబర్ టీ. ఎస్. 01ఏ. యు. 1084ను అతివేగంగా ,అజాగ్రత్తగా నడిపి అబుహజం స్కూటి కి ఢీ కొట్టాడు. దాంతో అబుహజం కింద పడి గాయాలు పాలు అయ్యారు. అతివేగంగా, అజాగ్రత్తగా ట్రాక్టర్ ను నడిపినా లింగేశ్వర్ పై చర్య తీస్కోవాలని క్షతగాత్రుడు అబుహజం వాళ్ల తాత ముఖీద్ ఫిర్యాది చెయ్యగా, ఫిర్యాదుదారు ఫిర్యాదు మేరకు లింగేశ్వర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## పొలాల్లోకి దూసుకెళ్లిన మార్కెట్ చైర్మన్ కారు

బతుకమ్మ, బాన్సువాడ : వర్ని మార్కెట్ కమిటీ చైర్మన్ సురేష్ గురువారం ఉదయం అదుపుతప్పి పొలాల్లోకి దూసుకెళ్లి బోల్తా పడింది. సురేశ్ తన కారులో మరో ఇద్దరితో కలిసి హైదరాబాద్‌కు బయలుదేరారు. వర్ని మండలం కూనిపూర్ శివారులో ప్రమాదవశాత్తు కారు అదుపు తప్పి పొలాల్లోకి దూసుకెళ్లి బోల్తా పడిరది. ప్రమాదంలో ఇద్దరికి స్వల్ప గాయాల్కైనట్లు సమాచారం.

## ప్రజలకు అవగాహన కల్పించాలి



కమ్మర్ పల్లీ, బతుకమ్మ: సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వర్షాకాలం కావున ప్రజలు నివసించే ప్రాంతాలు అపరిశుభ్రంగా ఉంటే డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా వంటి వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఎక్కువగా ఉంటుంది కాబట్టి ప్రజలను అప్రమత్తంగా ఉంచాలని జిల్లా మలేరియా విభాగం అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ అన్నారు. కమ్మర్ పల్లీ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను ఆయన సందర్శించి వైద్య సిబ్బందికి అవగాహన కల్పించారు.

## లంబాడా జాతి ఉన్నతిని కాపాడాలి

### డివిజన్ నాయకులు బాధవత్ శర్మ నాయక్



భీమ్‌గల్, బతుకమ్మ : నూతంగా ఎన్నికైన బంజారా సేవ సంఘ్ కార్యవర్గ నాయకులు, సభ్యులు మన లంబాడా జాతి ఉన్నతికోసం పాటుపడాలని ఆర్మూర్ డివిజన్ ఎన్నికల నిర్వహణ పర్యవేక్షకులు, డివిజన్ సంఘ్ నాయకులు భాధవత్ శర్మ నాయక్ పిలుపునిచ్చారు. గురువారం ఆర్మూర్ డివిజన్ బాల్కొండ కానిస్టెన్సీలోని కమ్మర్ పల్లి, ఎర్గట్ల మండల బంజారా సేవ సంఘ్ మండల కమిటీలకు ఎన్నికలు నిర్వహించారు. డివిజన్ ఎన్నికల అధికారి భూక్యా లక్ష్మణ్ నాయక్ ఏ. డీ.ఈ, తాజా మాజీ ఏబిఎస్ఎస్ డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ భూక్యా చంద్రునాయక్ ల ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు.

## సమరశీల పోరాటాలకు సన్నద్ధం కావాలి

### టియుసిఐ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎస్.ఎల్ పద్మ



సిరికొండ, బతుకమ్మ : శ్రమజీవులంతా సంఘటితమై సమరశీల పోరాటాలకు సన్నద్ధం కావాలని,కార్మిక వర్గ రాజ్యస్థాపనే ధ్యేయంగా టియుసిఐ లక్ష్యంగా పనిచేస్తోందని టియుసిఐ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎస్. ఎల్ పద్మ అన్నారు. గురువారం ట్రేడ్ యూనియన్ సెంటర్ అఫ్ ఇండియా (టియుసిఐ)నిజామాబాద్ రూరల్ కామారెడ్డి సంయుక్త జిల్లా ప్రథమ మహాసభ లను సిరికొండ మండల కేంద్రం లోని కామ్రేడ్. ఎం. రాజేందర్ నగర్ (ఎంఎన్ పంక్షన్ హాల్)లో నిర్వహించారు. ఈసందర్బంగా ఆమె మాట్లాడుతు దేశంలో శ్రమజీవుల శ్రమను దోపిడీ చేస్తు యాజమాన్యాలు కుబేరులవుతున్నారన్నారు.

## అమిత్ షా సభ సక్సెస్ కై సన్నాహక సమావేశం



భీమ్ గల్, బతుకమ్మ : ప్రతిష్టాత్మక పసుపు బోర్డును జిల్లా కేంద్రంలో ప్రారంభించేందుకు గాను జిల్లాకు వస్తున్న కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా సభను సక్సెస్ చేసేందుకు గాను బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో సన్నాహక సమావేశంను నిర్వహించారు. పట్టణం లో ఎల్ జే ఫంక్షన్ హాల్ లో పట్టణ అధ్యక్షులు కనికరం మధు ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతు పట్టణం నుండి బీజేపీ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున తరలి వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో రైతులను తరలించాలని అన్నారు. ఈ సభ సక్సెస్ ను పార్టీ ప్రతి నాయకుడు, కార్యకర్త తన భాధ్యతగా తీసుకువాలని కోరారు.